




## డాక్టర్ గుడిపాటి లలిత శర్మకి కెవి సత్యనారాయణ సంగీత ప్రతిభా పురస్కారం



**ఏలూరు,మేజర్‌న్యూస్:** సంగీతకళాకారిణిగా,సంగీతకళకు విశిష్ట సేవలు అందించుచున్న డాక్టర్ గుడిపాటి లలిత శర్మ సంగీత కళ సేవకు గుర్తింపుగా కెవి సత్యనారాయణ సంగీత ప్రతిభ పురస్కారం 2023 నకు ఎంపిక చేయడమైనది.ఈ అవార్డుని ఈ నెల 15వ తారీఖున కేవీఎస్ ట్రస్ట్ ఫైన్ ఆర్ట్స్ అకాడమీ వారి ఆధ్వర్యంలో శ్రీమత్ మార్కండేయ వేద పాఠశాల (రామచంద్ర రావు పేట) ఏలూరులో సాయంత్రం 6 గంల నుండి జరిగే సంగీత సభలో డాక్టర్ గుడిపాటి లలిత శర్మకి అవార్డును కళారత్న కేవి సత్యనారాయణ ప్రధానం చేస్తారు.ఈ అవార్డు, జ్ఞాపిక,5116 నగదు, శాలువతో సత్కరించబడును విద్యావేత్త, సంగీత కళాకారిణి, సామాజిక సేవకురాలు, వివిధ సంస్థలలో ముఖ్య పాత్ర పోషించుచున్న డాక్టర్ గుడిపాటి లలిత శర్మని కెవి సత్యనారాయణ సంగీత ప్రతిభ పురస్కారం 2023తో సత్కరించుకోవడం చాలా సంతోషముగా ఉన్నది అని కెవియస్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ కేవి సత్యనారాయణ తెలియజేసారు

17వ
సూర్య
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా


# సొంత ఇంటి కల నెరవేర్చిన సీఎం జగన్

### - దువ్వ గృహ నిర్మాణాల సభలో మంత్రి కారుమూరి,జిల్లా కలెక్టర్, ఎమ్మెల్సీ







**తణుకు,మేజర్ న్యూస్:** ఇళ్ళు, విద్యా, వైద్యం ప్రజల ముంగిటకే చేర్చిన గొప్ప ప్రభుత్వాన్ని ప్రజలు ఎల్లప్పుడు ఆశీర్వదించాలని రాష్ట్ర పౌర సరాలు,వినియోగాదారులశాఖమంత్రిడా.కారుమూరి వెంకట నాగేశ్వరరావు కోరారు. నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు పథకంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 5 లక్షల ఇళ్లను పూర్తి చేసిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి కాకినాడ జిల్లా పెద్దాపురం సామర్లకోటలో గృహౌత్సవాల్లో పాల్గొని వైయస్సార్ జగనన్న హౌసింగ్ కాలనీ లేఔట్‌లను ప్రారంభించారు. ఈ సందర్భంగా గురువారం తణుకు మండలం దువ్వ గ్రామం జగనన్న లేఅవుట్‌లో గృహౌత్సవాలుకార్యక్రమానికిమంత్రిడా.కారుమూరి వెంకట నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వైయస్సార్ జగనన్న కాలనీ లేఔట్ ముఖ ద్వారం వద్ద ఏర్పాటు చేసిన శిలా ఫలకాన్ని మంత్రి డా.కారుమూరి వెంకట నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, ఎమ్మెల్సీ వంకా రవీంద్ర నాథ్, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. రామ్ సుందర్ రెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిదులు పాల్గొని ప్రాంభించారు. అనంతరం ముఖ్యమంత్రి కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు.ఈ సంధ్భంగా మంత్రి డా.కారుమూరి వెంకట నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రజల ఆర్థిక అవసరాలను గుర్తించి అన్ని విధాలుగా సాయం చేసేందుకు మన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంతగానో పాటుపడుతున్నారన్నారు. ప్రతి పేదవాని సొంత ఇంటి కల నెరవేచ్చేం దుకు కోట్లాది రూపాయలతో భూసేకరణ చేయడం తో పాటు, పెద్ద ఎత్తున ఇంటి నిర్మాణాలను చేసి నేడు ప్రజలకు అందజేయడం ఎంతో సంతోషించ దగిన విషయం అన్నారు. పేదవాడికి ఏదైనా అనారోగ్యం వస్తే మరింత పేదవాడుగా మారకూ డదనే ప్రతి ఇంటికి వైద్యాన్ని ఉచితంగా అందజేస్తు న్నారన్నారు. అలాగే పేద పిల్లలు విద్యకు దూరం కాకుండా మంచి విద్యను అభ్యసించేందుకు 67 వేల కోట్ల రూపాయల నిధులను విద్యకు కేటాయించి కేటాయించి ఖర్చు చేయడం జరుగుచున్నదన్నారు. ప్రతిపక్ష నాయకుడు దోచుకోవడం తప్ప ప్రజలకు ఖర్చు చేసింది ఏమీ లేదని, నేడు అవినీతి కేసులో జైలు పాలు అవ్వడం కూడా మీరందరూ చూస్తూనే ఉన్నారన్నారు. ద్వాక్రా మహిళలకు, రైతులకు రైతులకు రుణమాఫీ చేయడంతో పాటు, నాడు నేడు కార్యక్రమం ద్వారా పాఠశాలల మౌలిక వసతులను అభివృద్ధిని చేయడం, సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, హెల్త్ క్లినిక్ లు, తదితర భవనాలను కూడా నిర్మాణం చేసుకోవడం జరిగిందన్నారు. మన ముఖ్యమంత్రి ప్రజలకు మంచి భవిష్యత్తు ఇచ్చారని, అందరికీ ఆర్థిక ఫలాలను అందజేశారని, మంచి ప్రభుత్వాన్ని మళ్లీ, మళ్లీ ఆశీర్వదించాలని ఈ సందర్భంగా మంత్రి కారుమూరి కారుమూరి ప్రజలను కోరారు.జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ పండుగ వాతావరణంలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకున్నామని, ఈ వాతావ రణానికి మన ముఖ్యమంత్రి కారణమన్నారు. ఇటువంటి కార్యక్రమానికి జిల్లా యంత్రాంగం కూడా ఎదురుచూస్తున్నదని, జిల్లాలో 28 వేల వరకు గృహ నిర్మాణాలను పూర్తి చేసుకోవడం జరిగిందనీ, నేడు దువ్వ గ్రామంలో ఇళ్ల నిర్మాణాలు పూర్తయిన 250 గృహాలను ప్రారంభించుకోవడం సంతోషించదగిన విషయం అన్నారు. జిల్లాలో 1.05 లక్షల మందికి ఇళ్ల పట్టాలను అందజేయడ జరిగిందన్నారు. పశ్చిమగోదావరి జిల్లాలో గృహప్రవేశాలు చేయకముందే ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేసి, విద్యుత్ సౌకర్యాన్ని కూడా కలుగచేయడం జరిగిందన్నారు. ఇక్కడే అంగన్వాడి సెంటర్, పాఠశాల పాఠశాల కూడా రాబోతున్నాయని తెలిపారు. జిల్లాలో 71 వేల గృహాలను చేస్తే సుమారు 28 వేల గృహ నిర్మాణాలను పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు. అర్హులైన వారికి ఇంటి స్థలం మంజూరు, సొంత ఇంటి నిర్మాణం చేసి ఇవ్వాలనేదే లక్ష్యం అన్నారు. ఎమ్మెల్సీ వంకా రవీంద్రనాథ్ మాట్లాడుతూ దువ్వ గ్రామ ప్రజలకు హైవే పక్కనే ఖరీదైన స్థలం మంజూరు చేసి ఇల్లు నిర్మించి ఇవ్వడం చాలా సంతోషించదగిన విషయం అన్నారు. లబ్ధిదారు ఆకుల దుర్గా మాట్లాడుతూ సొంత ఇంటి కల కలగానే మిగిలిపోతుంది అనుకున్నానని, ఇల్లు లేని వారి కష్టం ఇల్లు లేని వారికే తెలుస్తుందన్నారు. పేదవాళ్లకు గృహ నిర్మాణాలు చేసి ఇచ్చిన జగనన్నకు జీవితాంతం రుణపడి ఉంటాను అన్నారు. ఊరి అవతల ఇస్తున్నారు, ఇదంతా అయ్యే పనేనా అన్నవారికి ఊరును ఏర్పాటు చేసే నిరూపించారన్నారు.మరో లబ్ధిదారు క్రోవిడ వెంకటలక్ష్మి మాట్లాడుతూ 20 సంవత్సరాలుగా అద్దె ఇళ్లలోనే ఉంటున్నామని, నా భర్త వికలాంగుడని తెలిపారు. ఎన్నిసార్లు ఇళ్ల స్థలం అడిగిన ఎవరు ఇవ్వలేదని, స్వర్గీయ రాజశేఖర్ ప్రభుత్వంలో పెన్షన్ మంజూరు అయ్యిందని, నేడు జగనన్న ప్రభుత్వంలో ఇంటి స్థలం మంజూరు చేసి, గృహ నిర్మాణం చేసి ఇవ్వడం జరిగిందన్నారు. ఇటీవల మా మామగారు స్వర్గస్తులైనారని, అద్దె ఇంటి వారితో ఇబ్బంది లేకుండా, వారి కర్మకాండలు నా స్వగృహంలోనే చేసుకోవడం ఎంతో ప్రభుత్వానికి ఎప్పటికి రుణపడి ఉంటాం అన్నారు.మరో లబ్ధిదారులు ఆవిడి జయ కుమారి మాట్లాడుతూ నాకు ఇళ్ల స్థలం మంజూరు అయిందని, నా భర్తకు ఆరోగ్యం సరిగా లేక ఇల్లు కట్టుకోలేదని కట్టుకోలేదని తెలిపారు.

ప్రభుత్వం పేదవారికి వివిధ పథకాల ద్వారా లక్షలాది రూపాయలు జమ చేస్తున్నదని, వాటిని అనుభవిస్తూనే ప్రభుత్వాన్ని వారు దూషించడం నన్ను ఎంతో కలిచి వేస్తుందనీ సభలో వాపోయారు.ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి, ఆర్డీవో కె చెన్నయ్య, గృహ నిర్మాణ శాఖ పిడి డా.ఆర్సీ ఆనంద కుమార్, ఇ ఇ బి.వెంకట రమణ, ప్రత్యేక అధికారి పి. శ్రీనివాస రావు, తహశీల్దారు పియన్ డి. ప్రసాదు, యంపిడివో కె కిరణ్ కుమార్, జెడ్పీటీసి సభ్యులు ముళ్ళపూడి అన్నపూర్ణ దేవి, యంపిపి రుద్ర ధనరాజు, ఏయంసి ఛైర్మన్లు నత్తా కృష్ణ వేణి, బి భరణి, సొసైటీ అధ్యక్షులు జెయస్ఆర్ వియన్ కృష్ణం రాజు, గ్రామ సర్పంచి అడ్డా వెంకట సూర్యనారాయణ మూర్తి, మండల వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## 14,15వ తేదీలలో సబ్ ఇన్ స్పెక్టర్ మెయిన్స్ ఫైనల్ వ్రాత పరీక్షలు

### డిఐజి అశోక్ కుమార్,ఎస్పీ మేరీ ప్రశాంతి వెల్లడి దళారుల మాటలు నమ్మవద్దు..సెల్ ఫోన్లు నిషేధం



**ఏలూరు,మేజర్‌న్యూస్:** రెండురోజుల పాటు (అక్టోబర్ 14(శనివారం), అక్టోబర్ 15 (ఆదివారం)తేదిలలోఏలూరు పట్టణ కేంద్రంలోని 5పరీక్ష కేంద్రాలలో ఎస్ఐ మెయిన్స్ ఫైనల్ వ్రాత పరీక్షలు జరగనున్నాయని ఏలూరు రేంజ్ డీఐజీ జివిజి అశోక్ కుమార్ ,ఏలూరు జిల్లా ఎస్పీ డి మేరీ ప్రశాంతి తెలిపారు.ఈ సంధర్భంగా గురువారం ఏలూరు పోలీస్ ప్రధాన కార్యాలయంలో గల సమావేశ మందిరంలో ఒక సమావేశం నిర్వహించారు. 2 రోజుల పాటు జరిగే పరీక్షలలో నాలుగు పేపర్లు (2 పేపర్లు డిస్క్రిప్టివ్ టైప్,2 పేపర్లు ఆబ్జెక్టివ్ టైప్) ఉంటాయి. అక్టోబర్ 14వ తేది ఉదయం 10 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు (పేపర్-I) & మధ్యాహ్నం 2.30 నుండి సాయంత్రం 5.30 వరకు (పేపర్ II) ఉంటుంది.అక్టోబర్ 15 వ తేది ఉదయం 10 నుండి మధ్యాహ్నం 1గంట వరకు (పేపర్-III) , మధ్యాహ్నం 2.30 నుండిసాయంత్రం 5.30 వరకు (పేపర్-IV) పరీక్ష జరగనుంది. ఎస్సై మెయిన్స్ పరీక్ష రాసే అభ్యర్థుల పరీక్ష కేంద్రాలు 5సిఆర్ఆర్ రెడ్డి ఇంజనీరింగ్ కాలేజ్ వట్లురు,సిఆర్ఆర్‌రెడ్డి పాలిటెక్నిక్ కాలేజ్ వట్లురు.సిఆర్ఆర్ రెడ్డి మహిళా కళాశాల ఏలూరు.సి ఆర్ ఆర్ రెడ్డి అటానమస్, డిగ్రీ కాలేజ్ ఏలూరు.సెంట్ థెరీసా కళాశాల ఏలూరు. ఈ పై 5 పరీక్ష కేంద్రాలలో 4, 162 మంది అభ్యర్ధులు ఎస్సై మెయిన్స్ పరీక్షకు హాజరువుతున్నారని తెలిపారు.దళారుల మోసపూరిత మాటలు , ఉద్యోగాలు ఇప్పిస్తామని గాని చెప్పే వారి మాటలు నమ్మి డబ్బులు ఇచ్చి నష్టపోవద్దని ఎస్సై మెయిన్స్ ఫైనల్ రాత పరీక్ష రాసే అభ్యర్థులకు ఏలూరు రేంజ్ డిఐజి , ఏలూరు జిల్లా ఎస్పీ వివరించారు.పోలీసు నియామక ప్రక్రియ వ్రాత పరీక్షలు డిఎస్పీ స్థాయి అధికారుల పర్యవేక్షణలపారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరుగుతాయన్నారు.పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు.

వదంతులు, పుకార్లు నమ్మవద్దన్నారు. పరీక్ష హాజరయ్యే అభ్యర్దులు హాల్ టికెట్,ఆధార్ వంటి గుర్తింపు కార్డు మాత్రమే తీసుకు రావాలన్నారు. ఎలక్ట్రానిక్ వస్తువులు, వాచ్‌లు,సెల్‌ఫోన్‌లు తీసుకురా కుడదన్నారు.దూర ప్రాంతాలనుండివచ్చేఅభ్యర్థులుముందు రోజేఎగ్జామ్ సెంటర్ల ప్రాంతాలకు చేరుకోవాలన్నారు. దళారుల గురించి తెలిస్తే డయల్ 100కు గాని,దగ్గర్లోని పోలీసుస్టేషన్‌లోగానిసమాచారం అందించాలని, సమాచారమిచ్చిన వారి వివరాలనుగోప్యంగా ఉంచుతామని ఈ సంధర్భంగా ఏలూరు రేంజ్ డిఐజి జి.వి.జి అశోక్ కుమార్ , జిల్లా ఎస్పీ డి మేరీ ప్రశాంతి తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీఅడ్మిన్ ఎంజెవి భాస్కరరావు,ఏలూరుడిఎస్పీ శ్రీనివాసులు, సీఐలు, ఎస్ఐలు, పోలీస్ అధికారులు, బయోమెట్రిక్,ఫింగర్ ప్రింట్ సిబ్బంది పాల్గొన్నారు.

## కాపులను మోసం చేసిన చంద్రబాబు

### ముద్రగడ కుటుంబాన్ని హింసించిన సంగతి మరిచారా? డబ్బు సంపాదించడమే పవన్ కళ్యాణ్ పని 'కాపు నేస్తం'లో డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ





**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్:** తాడేపల్లిగూడెం పట్టణంలో 'కాపు నేస్తం' భారీబహిరంగ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు కాపు సామాజిక వర్గానికి చేసిన మేలు ఏమైనా ఉందా? అని ప్రశ్నించారు,చంద్రబాబు 14ఏళ్ళు పాలించినా ఒక్క పథకం కూడా కొనసాగుతుంది అనడానికి ఉందా? అని ప్రశ్నించారు. సీఎం జగన్మోహన్ రెడ్డి పాలనలో ఏ ఒక్కరికి పథకం అందకుండా ఒక్కరు కూడా లేని పరిస్థితి ఉందన్నారు. సంవత్సరానికి 5వేల కోట్లు ఇస్తానని కాపులను చంద్రబాబు మోసం చేసాడన్నారు. కాపులను అణగదొక్కేం దుకు ముద్రగడ కుటుంబాన్ని నానా హింసలకు గురిచేసి, రైలుకు నిప్పు పెట్టించి కాపులపై దొంగ కేసులు పెట్టించాడన్నారు. ఏ రాజకీయ పార్టీ అయినా ప్రజలకు మేలు చేసేందుకు అధికారంలోకి వస్తానని చెప్తారు, కానీ పవన్ కళ్యాణ్ మాత్రం జగన్మోహన్ రెడ్డి రహిత ప్రభుత్వం కోసం కృషి చేస్తా అనడం ఎంత అవివేకమన్నారు. రాష్ట్రంలో 4సంవత్సరాలలో సుమారు 1492కోట్లు కాపు సోదరీమణులకు అందించిన ఘనత జగన్మోహన్ రెడ్డి కే దక్కిందన్నారు.పవన్ కళ్యాణ్ తెలివి తక్కువ కాదు, చాలా తెలివైన వ్యక్తి అతను, డబ్బులు సంపాదించడం తప్ప వేరే ఆలోచన లేని వ్యక్తి పవన్ కళ్యాణ్ అన్నారు.

చంద్రబాబు దగ్గరికి వెళ్తున్నా ఏం మాట్లాడదాం అంటారని తోటి ముఖ్య నాయకులతో చర్చించింది లేదన్నారు.తెలుగుదేశం తో కలిసి వెళతాం అని ప్యాకేజీ కుదుర్చుకుని జైలు



నుండి బయటకు వచ్చి ప్రకటించి, గుడ్డిగా పవన్ ని నమ్ముకున్న కాపు నాయకులు పరువు తీసేసాడన్నారు. మెడకు రాయి కట్టుకుని గోదాట్లోకి దూకేసాడు, మన పరువు తీసేసాడు అని కాపు పెద్దలు బుర్ర బాదుకున్న పరిస్థితి ఉందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పెద్ద

# సాకారమైన పేదల సొంతింటి కల

### - చేబ్రోలులో వైఎస్ఆర్. జగనన్న లేఅవుట్‌లో సామూహిక గృహ ప్రవేశాలు
### - కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్







**ఉంగుటూరు,మేజర్‌న్యూస్ :** ఏలూరు జిల్లా ఉంగుటూరు మండలం చేబ్రోలులో వైఎస్ఆర్ జగనన్న కాలనీలో ఆనందోత్సాహాలతో గురువారం సామూహిక గృహ ప్రవేశాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్, రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి ఆళ్ల కాళీకృష్ణ శ్రీనివాస్(నాని), జెడ్పి చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాదరావు, శాసన మండలి సభ్యులు జయమంగళ వెంకటరమణ, ఉంగుటూరు శాసన సభ్యులు పుప్పాల శ్రీనివాసరావు(వాసుబాబు), దెందులూరు శాసన సభ్యులు కొఠారి అబ్బయ్యచౌదరి, డిసిఎంఎస్ చైర్మన్ వేంద్ర వెంకటస్వామి, టిటిడి బోర్డు సభ్యులు పెదబాబు, ఎంపిపి గంటా శ్రీలక్ష్మి, జెడ్పి టిసి కొరిపల్లి జయలక్ష్మి, సర్పంచ్ రాందే లక్ష్మి సునీత, ఎంపిటిసి సభ్యులు రాయి లక్ష్మి, మనసాల నాగమణి, హౌసింగ్ ఇన్ చార్జి పిడి డా. ఆర్. విజయరాజు తదితరులు పాల్గొన్నారు. అనంతరం దివంగత ముఖ్యమంత్రి డా.వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి ఆళ్ల కాళీకృష్ణ శ్రీనివాస్(నాని) ఆవిష్కరించారు. ఉంగుటూరు శాసన సభ్యులు పుప్పాల శ్రీనివాసరావు(వాసుబాబు) అధ్యక్షత వహించిన కార్యక్రమంలో కాకినాడ జిల్లా సామర్లకోట నుంచి వర్చువల్ విధానంలో ముఖ్యమంత్రి సందేశాన్ని అందరూ వీక్షించారు.

ఈ సందర్భంగా మాజీ ఉప ముఖ్యమంత్రి ఆళ్ల కాళీకృష్ణ శ్రీనివాస్(నాని) మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అనేక ఇబ్బందులు వున్నప్పటికీ పేదల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను ద్విగ్విజయంగా అమలు చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని అన్నారు. కరోనాతదితర విపత్కరపరిస్థితులను సమర్ధవంతంగా ఎదుర్కొని ప్రజలకిచ్చినమాటను నిలబెట్టుకుంటూ సామాజిక పెన్షన్లు, వైఎస్ఆర్ చేయూత, వైఎస్ఆర్ రైతు భరోసా, అమ్మఒడి, వాహన మిత్ర, వైఎస్ఆర్ సున్నావడ్డీ, వంటి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేసిందన్నారు. సొంతఇల్లు అనేది ఒక కుటుంబానికి జీవితం అని అటువంటి కలను సాకారం చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు.

జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 5 లక్షల కుటుంబాల సొంతఇంటి కలను నిజం చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ప్రత్యేకంగా అభినందిస్తున్నానన్నారు. ఏలూరు జిల్లాలో ఇళ్ల స్థలాల కోసం రూ. 458.63 కోట్లతో 984 ఎకరాలను సేకరించడం జరిగిందన్నారు. జిల్లాలో పియంఎవై అర్బన్ కింద 83 వేల 825, పియంఎవై గ్రామీణ కింద 15 వేల 049 ఇళ్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. పియంఎవై అర్బన్ కింద 778 లేఅవుట్లలో 59 వేల 045మందికి ఇళ్లు మంజూరు చేశామన్నారు. ఇళ్లు స్వయంగా నిర్మించుకోలేని వారికి ఆప్షన్-3 ద్వారా కాంట్రాక్ట్ ద్వారాఇళ్లు నిర్మించే వెసులుబాటు కల్పించడం జరిగిందన్నారు. ఇప్పటికే 25 వేల 325 ఇళ్లు నిర్మాణం పూర్తికాగా వచ్చే డిశంబరు నాటికి మరో 25 వేల ఇళ్లు పూర్తిచేయాలనే లక్ష్యంతో ఉన్నామన్నారు. 686 లేఅవుట్లలో రూ. 141 కోట్లతో నీటి సదుపాయాన్ని, రూ.85 కోట్ల విలువైన విద్యుత్ సదుపాయాలని కల్పించామన్నారు. ఈరోజు వర్చువల్ గా గృహ ప్రారంభోత్సవాలను ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించుకోవడం ఆనందంగా ఉందన్నారు.

**ఉంగుటూరు శాసన సభ్యులు పుప్పాల శ్రీనివాసరావు**

(వాసుబాబు) మాట్లాడుతూ ఉంగుటూరు నియోజకవర్గంలో 6 వేల ఇళ్లు మంజూరు కాగా ఇప్పటికే 3 వేల 500 ఇళ్ల నిర్మాణం పూర్తిచేశామని మిగిలి 2500 ఇళ్లు డిశంబరు నాటికి పూర్తి చేస్తామన్నారు. నియోజకవర్గంలో సొంతస్థలాలు ఉండి, ఇంకా ఇళ్లకోసం అర్హులైనవారు సుమారు 5 వేల 500 మంది సంబంధించి ప్రాజెక్ట్ రిపోర్టు అప్ లోడ్ చేయడం జరిగిందన్నారు. వీటి మంజూరు విషయంపై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు. చేబ్రోలు లేఅవుట్లో 181 ఇళ్లు మంజూరు చేయగా ఈరోజు 90 ఇళ్లకు గృహ ప్రవేశాలు చేయడం జరిగిందన్నారు. చేబ్రోలు లేఅవుట్ లో రూ. 4 లక్షలతో వీధి దీపాలు మంజూరు చేసి ఏర్పాటు చేసిన జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ కు శాసన సభ్యులు వాసుబాబు కృతజ్ఞతలు తెలిపారు. ఈ లేఅవుట్ లో ఇళ్ల నిర్మాణాల్లో కృషి చేసిన ఇంజనీరింగ్ అసిస్టెంట్లు కళ్యాణి, నాగరాజు, డిఇ సోమేశ్వర రావు, ఏఇ రమాకాంత్ లను శాసన సభ్యులు వాసుబాబు అభినందించారు.ఈ కార్యక్రమంలోఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ, ఉంగుటూరు నియోజకవర్గంలోని పలువురు ఎంపిపిలు, జెడ్పిటిసిలు, వైఎస్ఆర్ సిపి నాయకులు, ఎంఆర్డి బలరాం, ఘంటా ప్రసాదరావు, దొంతంశెట్టి సత్యనారాయణ, ఏలూరు ఆర్డిఓ ఎన్.ఎస్.కె. ఖాజావలి, డ్వామా పిడి పి. రాము, ఎపిఇపిడిసిఎల్ ఎస్ఇ పి. సాల్మన్ రాజు, జిఎస్ డబ్ల్యూ నోడల్ అధికారి రమణ, తహశీల్దార్ ఏవి రమణరావు, ఎంపిడిఓ ప్రేమాన్విత, తదితరులు పాల్గొన్నారు.

సూర్య
పశ్చిమ గోదావరి
శుక్రవారం,
13 అక్టోబర్ 2023


# రోడ్డు ప్రమాదంలో ఒక విద్యార్థి మృతి మరొకరికి గాయాలు



**పెదవేగి,మేజర్‌న్యూస్:** రోడ్డు ప్రమాదంలో ఓ విద్యార్థి దుర్మరణం పాలవ్వగా మరొక విద్యార్థి తీవ్రంగా గాయపడ్డాడు. పెదవేగి పోలీసులు తెలిపిన వివరాలు ఇలాఉన్నాయి. వంగూరుకు చెందిన ఉదయ్ కిరణ్ ఏలూరులోని డీఎల్డీసీ (ఐటీఐ) లో డీజిల్ మెకానిక్ కోర్సు నేర్చుకుంటున్నాడు. గురువారం ఉదయం ఉదయ్ కిరణ్ ద్విచక్రవాహనంపై బి.సింగవరానికి చెందిన స్నేహితుడు పల్లెపాముల చరణ్ను తీసుకుని ఏలూరుకు బయలుదేరాడు. జానంపేట సమీపంలో ఏలూరు - చింతలపూడి రహదారిలో ఆటోను ఢీకొట్టి పడిపోయారు. ఈ ప్రమాదంలో ద్విచక్రవాహనాన్ని నడుపుతున్న ఉదయ్ కిరణ్(19) తలకు తీవ్రగాయమై అక్కడికక్కడే మృతిచెందాడు. అతనితోపాటు ఉన్న స్నేహితుడు కాలు విరిగి, అపస్మారక స్థితికి చేరుకున్నాడు. స్థానికులు క్షతగాత్రుని ఆస్పత్రికి తరలించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. దీనిపై కేసు నమోదుచేసి, దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

# జగనన్న పాలనలో విప్లవాత్మమైన మార్పులు

– ప్రభుత్వ విప్ ముదునూరి ప్రసాదరాజు



**మొగల్తూరు, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో అన్ని రంగాల్లోనూ ప్రజలు విప్లవాత్మమైన మార్పులు చూస్తున్నారని ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరు ప్రసాదరాజు అన్నారు. మొగల్తూరు మండలం పేరు పాలెం సౌత్ గ్రామ సచివాలయం వద్ద గురువారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరానికి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ గ్రామ సచివాలయాలు ఏర్పాటు చేసి ప్రజల వద్దకే పాలన తీసుకురావడం జరిగిందన్నారు. అలాగే మారుమూల ఉన్న ప్రాంతాలకు సైతం స్పెషలిస్టు లైన డాక్టర్ల బృందంలు వచ్చి జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాల్లో వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు. గ్రామంలో ఉన్న ప్రజలందరికీ వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు.. పేద కుటుంబాలు వైద్యానికి ఇబ్బంది పడకుండా పూర్తిస్థాయిలో ప్రభుత్వమే వైద్య సదుపాయము కల్పిస్తుందని ఆయన అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామంలోనూ సింగిల్ బెడ్ ఆసుపత్రులను నిర్మించుకున్నామన్నారు. చిన్న చిన్న అనారోగ్య సమస్యలు వచ్చినప్పుడు బయటకు వెళ్లకుండా వైద్య సదుపాయమును పొందవచ్చునని ఆయన చెప్పారు. ఫ్యామిలీ డాక్టర్లు ఇప్పటికే ప్రజల వద్దకు చేర్చడం జరిగిందని ఆయన అన్నారు. గ్రామంలో ఆరు ప్రభుత్వ కార్యాలయం నిర్మించుకుని 60 మంది ప్రభుత్వ సిబ్బంది అందుబాటులో ఉండి వివిధ రకాల సేవలను అందిస్తున్నారని ఆయన చెప్పారు. తూర్పు తాళ్ల ఆస్పటల్ ఆధునీకరణంగా తీర్చిదిద్దడం జరిగింది అన్నారు. ముందుగా పేరుపాలెం సౌత్ లో రూ:40, లక్షలు జి జి ఎం నిధులతో నిర్మించిన సిసి రోడ్డు కల్వర్టును ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి తిరుమని బాబ్జి, వైస్ ఎంపీపీ కైలాస సుబ్బారావు, సర్పంచి శ్రీమతి తిరుమని విజయలక్ష్మి ,ఎంపీటీసి సరాబందురాజు ,కర్రీ ఏసుబాబు ,తన్నేటి గిరి, పోతుల రమేష్, కటికల సూర్రావు ,కొప్పాడ నాగరాజు, ఉంగరాల ఫణి,కొండేటి వెంకట్రావు, పోతినేని యుగంధర్, కె. కిషోర్ ,మండల స్పెషల్ ఆఫీసర్ వి. విజయలక్ష్మి, ఎంపీడీవో బాబ్జి, డాక్టర్లు ,సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.

# మొగల్తూరులో నా మట్టి నాదేశం



**మొగల్తూరు,మేజర్ న్యూస్ :** నామట్టి నా దేశం కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ ము లోని మొగల్తూరు మండలం 17పంచాయతీలనుండి మట్టి సేకరణ చేసిఊరేగింపుగా మండలం కేంద్రం గాంధీ సెంటర్కుచేరుకున్నారు. గురువారం బిజెపి ఆధ్వర్యంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు కౌరి శ్రీనివాస్‌కు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నియోజకవర్గబిజెపి కన్వీనర్ పులపర్తి వెంకటేశ్వరరావు (పి వి ఆర్ ) హాజరయ్యారు. జిల్లా స్వచ్ఛభారత్ కన్వీనర్ మామిడి శెట్టి నరసింహారావు , జిల్లా ఎస్సీ మోర్చా మారంపూడి రాము, మండల సెక్రెటరీ, సానం నరసింహమూర్తి,మండల ప్రెసిడెంట్ గంగ రామారావు, దాసరి బాబి , రమేష్ ,ఇంటి ఏడుకొండలు, శ్రీనివాస్, కొల్లాటి చెన్నకేశవరావు, దుసనపూడి వెంకటేశ్వరరావునాయుడు భగవాన్,జక్కం శెట్టి సుబ్రహ్మణ్యం, గుత్తుల శ్రీనివాసరావు, కౌరు ప్రభాస్, కాసాని నరసింహమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# ముదునూరికి తప్పిన ప్రమాదం

**నర్సాపురం, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాద్ రాజు గురువారం స్థానిక ఒకటో వార్డులో నిర్మించిన కమ్యూనిటీ హాల్ భవనాన్ని ప్రారంభించారు. పార్టీ కార్యకర్తలు, అభిమానులు, అధికారులు ఉండగానే కట్లపాము హాలు లోకి వచ్చింది. దీనిని చూసిన వైసిపి కార్యకర్తలు కర్రలతో కొట్టి చంపారు. పామును చూసిన అక్కడ ఉన్న వారంతా ఆందోళనకు గురయ్యారు. వెంటనే చంపడంతో ఊపిరి పీల్చుకున్నారు.

## వైద్య ఆరోగ్యశాఖ కాంట్రాక్ట్ ఉద్యోగులకు నూరు శాతం జీతం ఇవ్వాలి



**పెదవేగి మేజర్ న్యూస్:** వైద్య ఆరోగ్య శాఖ కాంట్రాక్టు విధానంలో పనిచేయుచున్న అర్హులైన ఉద్యోగులందరికీ 100% గ్లాస్ సాలరీ (పేండిఎంహెచ్ంఆర్ఎ ) పునరుద్దిం చాలని రాష్ట్ర కన్వీనర్ బట్టు విజయవర్ధన్ డిమాండ్ చేశారు. ఏలూరు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం నందు శ్రీ ఎం నాగేశ్వరరావు ఇన్చార్జి డి ఎం అండ్ హెచ్ ఓ (ఆరోగ్యశాఖ అధికారి) గారిని కలసి వైద్యారోగ్య శాఖలో పనిచేయుచున్న మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్ స్త్రీ మరియు పురుష ,ఫార్మసిస్ట్ గ్రేడ్ 2 ,ల్యాబ్ టెక్నీషియన్ గ్రేడ్ 2, ఆప్తమిక్ ఆఫీసర్లకు మొదలగు కాంట్రాక్టు విధానంలో పనిచేస్తూ వారికి వైద్య ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ వెలగపూడి అమరావతి వారు జారీ చేసిన జీవో ఎంఎస్ నెంబరు 167 14/09/2023 డైరెక్టర్ ఆఫ్ హెల్త్ గొల్లపూడి వారు Rc no 4213 E4/Sec20/09/2023 ఇచ్చిన మెమో లను తక్షణమే అమలు జరిగేలా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అర్హుల జాబితాను తయారుచేసి కోల్పోయిన ఆర్థిక ప్రయోజనాలు 100% గ్రాస్ శాలరీ( పేండింఎ వాచ్ఆర్ఎ)లను పునరుద్దించాలని గౌరవ ఇన్చార్జి డిఎంహెచ్ఓ వారిని మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో దారం విజయ వర్ధన్ బట్టు రాష్ట్ర కన్వీనర్, దారం సభాపతి జిల్లా అధ్యక్షులు, అధ్యక్షులు మీసాల మురళీకృష్ణ అయ్యప్ప సింగరాజు కాపా నాగరాజు వైద్య ఆరోగ్యశాఖ కాంట్రాక్టు ఉద్యోగులు పాల్గొన్నారు

## హైస్కూలు, కాలేజీల శివారులో పొగాకు ఉత్పత్తులనిషేధం




**ఆగిరిపల్లి,మేజర్ న్యూస్:** జిల్లా ఎస్పీ ఎస్పీ డి.మేరీ ప్రశాంతి ఆదేశాల మేరకు, నూజివీడు డిఎస్పి ఈ.అశోక్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో,నూజివీడు రూరల్ సీఐ పి.బాల సురేష్ పర్యవేక్షణలో, ఆగిరిపల్లి ఎస్సై ఎన్ చంటిబాబు వారి సిబ్బందితో గురువారం ఆగిరిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న హైస్కూలు, కాలేజీలు పరిసర ప్రాంతాలలో పొగాకు ఉత్పత్తులు, సిగరెట్లు అమ్మకాలు నిషేధించిన నేపథ్యంలో, ఆ ప్రాంతాలలో పొగాకు ఉత్పత్తుల అమ్మకాలు జరుపుతున్న దుకాణలను, పచారీ దుకాణాలలో తనిఖీలు నిర్వహించ, పొగాకు ఉత్పత్తులు అమ్ముతున్న వారిపై మరియు బహిరంగంగా ధూమపానం, మద్యపానం చేయుచున్న 20 మంది వ్యక్తులపై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ హైస్కూల్లో, కాలేజీలుకు సమీప దూరంలో ఎటువంటి టుబాకో ప్రొడక్ట్స్ ను,విక్రయాలు చేయరాదని, అమ్మకాలు జరిపితే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

## అంతర్వేది లక్ష్మి నరసింహ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



**కైకలూరు,మేజర్‌న్యూస్:** చంద్రబాబు నాయుడు ఆరోగ్యంగా ఉండటం కోసం కైకలూరు టిడిపి శ్రేణులు తూర్పుగోదావరి జిల్లా రాజోలు నియోజకవర్గంలో అంతర్వేది లక్ష్మి నరసింహ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్- రిమాండ్ తొలగిపోవాలని, తిరిగి రాబోయే రోజుల్లో అధికారం చేపట్టి ముఖ్యమంత్రి అవ్వాలని రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలని స్వామివారిని వేడుకున్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బి కే యం నాని, తెలుగు యువత కార్యనిర్వాహన కార్యదర్శి పూల రామచంద్రరావు(రాజి)వీరబత్తిన సుధా,పడమట వాసు పాల్గొన్నారు

## యాసిడ్ దాడిలో నిందితులకు జైలు శిక్ష విధించినందుకు ఎస్పికి అభినందనలు



**ఏలూరు,మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలోనే ప్రాధాన్యత కలిగివున్న ఏలూరు విద్యానగర్లోని దళిత యువతి పై ఈ ఏడాది జూన్ నెల 13వ తేదీన జరిగినయాసిడ్ ఎటాక్ కేసులో ముద్దాయిలకు జీవిత ఖైదు విధించుట కొరకు కృషి చేసిన జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతికి ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యులు మేతర అజయ్ బాబు ధన్యవాదాలు తెలిపారు. జిల్లా ఎస్పీ ప్రత్యేక పర్యవేక్షణ చేసి దిశా చట్టంను స్ఫూర్తిగా తీసుకొని సదరు కేసులో ముద్దాయి లను వెంటనే అరెస్టు చేసి, సదరు కేసులో 21 రోజులలో దర్యాప్తు ను పూర్తి చేసిన పోలీసు శాఖను ఆయన అభినందించారు. జిల్లా ఎస్పీ తనదైన స్టైల్ ప్రదర్శించి స్పీడ్ ట్రయల్ ద్వారా 117 రోజులలో ముద్దాయిలకు శిక్ష పడే విధముగా పర్యవేక్షణ చేసిన జిల్లా ఎస్పీని మేతర అజయ్ బాబు, కాశీ కృష్ణ ఎస్సీ ఎస్టీ సభ్యులు గురువారం ఏలూరు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. అజయ్ బాబు మాట్లాడుతూ "మహిళా చట్టాలను ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన జిల్లా కలెక్టర్ , ఏలూరు రేంజ్ డీఐజీ, పోలీస్ అధికారులకు ఏలూరు డిఎస్పి, దిశ పోలీస్ స్టేషన్ సిఐ, పోలీస్ సిబ్బంది ఎస్సీ ఎస్టీ న్యాయమూర్తి, పబ్లిక్ ప్రాసిక్యూటర్, రెవిన్యూ సిబ్బందికి ప్రత్యేకమైన అభినందనలు తెలియజేశారు


## రైలులో పురుడు పోసుకున్న మహిళ



**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్:** 22838 ఎర్నాకులం జంక్షన్ టు హటాయి వెళుతున్న దర్తి అబ్బా ఎక్స్ప్రెస్ లో పురుడు పోసుకున్న మహిళ. 3టైర్ A/Cలో B13లో రశ్మిత (23) కోయంబత్తూర్ నుండి బాలంగిరి ప్రయాణం చేస్తున్న క్రమంలో తాడేపల్లిగూడెం రైల్వే స్టేషన్ సమీప ప్రాంతంలో పురుడు పోసుకున్న మహిళ. పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది. భర్త సుశాంత్‌తో రశ్మిత పురిటి కోసం పుట్టింటికి వెళుతూ రైలులోనే పురుడు పోసుకున్న సంఘటన తాడేపల్లిగూడెం రైల్వే స్టేషన్‌లో చోటుచేసుకుంది. వెంటనే చైన్ లాగి తాడేపల్లిగూడెం రైల్వే స్టేషన్‌లో రైల్వే అధికారులకు సమాచారం ఇచ్చిన భర్త మరియు టిసి. అప్రమత్తమైన రైల్వే అధికారులు 108కు సమాచారం అందించడంతో పైలట్ నీలిపాల దినేష్, ఈఎంటి అనూష రైల్వే స్టేషన్‌కి చేరుకొని రస్మితకు ప్రథమ చికిత్స చేసి తదనంతరం తాడేపల్లిగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించారు. తక్షణమే స్పందించిన వైద్యులు ఏరియా ఆసుపత్రి అవసరమైన అన్ని చికిత్సలు అందించారు. తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నట్లు ప్రశాంత్ తెలియజేశారు.

## దాకే అభిమన్యుడు సేవలు చిరస్మరణీయం

– బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తపన చౌదరి





**పోలవరం,మేజర్ న్యూస్:** దాకే అభిమన్యుడు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయేలా ఫౌండేషన్ ఏర్పాటు చేసి వారి కుటుంబ సభ్యులు చేస్తున్న సేవా కార్యక్రమాలే అభిమన్యుడుకి నిజమైన నివాళులు అని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి అన్నారు. గురువారం పోలవరం మండలం పాత పట్టిసీమ గ్రామంలో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన దాకే అభిమన్యుడు 16వ వర్ధంతి వేడుకలకు గారపాటి చౌదరి హాజరై అభిమన్యుడు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం దాకే ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ వ్యాస్ నరేష్, సుధీర్ కుమార్ వృద్ధులకు చీరలు, యువకులకు వాలీబాల్ కిట్లను గారపాటి చౌదరి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాకే ఫౌండేషన్‌ను ఏర్పాటు చేసి పట్టిసీమ గ్రామ అభివృద్ధికి సహకారం అందిస్తూ అలాగే సేవా కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మొడియం శ్రీనివాస్, బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు బొల్లిన నిర్మల కిషోర్, బిజెపి జిల్లా అధ్యక్షుడు చౌటుపల్లి చౌటపల్లి విక్రమ్ కిషోర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వర్గ సభ్యులు బొరగం వెంకటలక్ష్మి, మల్లిపూడి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## చిల్లర కూరగాయల వర్తక సంఘంచే అన్నదానం



**ఏలూరు, మేజర్ న్యూస్ :** కష్టాలన్నీ తొలగిపోయి ప్రజలందరూ సంతోషంగా ఉండాలని ప్రతి ఏడాది వినాయక చవితి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తున్న చిల్లర కూరగాయల వర్తక సంఘం సభ్యులు అభినందనీయులని జనసేన పార్టీ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా అధికార ప్రతినిధి, ఏలూరు నియోజకవర్గ ఇన్చార్జి రెడ్డి అప్పలనాయుడు అన్నారు. వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా గురువారం ఎన్ఎస్ కూరగాయల మార్కెట్ వద్ద చిల్లర కూరగాయల వర్తక సంఘం ఆధ్వర్యంలో వేలాది మందికి అన్న ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన రెడ్డి అప్పలనాయుడు మాట్లాడుతూ చిల్లర కూరగాయల వర్తక సంఘం సభ్యులందరూ ఐక్యమత్యంతో సేవా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. సభ్యులందరూ వ్యాపారంలో రాణిస్తూ ఇతరులకు సహాయ సహకారాలు అందించే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చిల్లర కూరగాయల వర్తక సంఘం అధ్యక్షులు బుద్ధాపు గోవిందరావు, సభ్యులు బొండా రాజా, దుంపాల గంగాధరరావు, నాయకులు చిన్నా, శివ, సంఘం సభ్యులు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు పాల్గొన్నారు.

# మందులు షాపుల్లో సీసీ కెమెరాలు కంప్యూటర్ తప్పక మార్చాలి

ఔషధ నియంత్రణశాఖ ఏలూరు జిల్లా సహాయ సంచాలకుడు హరిప్రసాద్ వెల్లడి



**పెదవేగి, మేజర్ న్యూస్:** మందుల విక్రయ దుకాణాల్లో సీసీ కెమెరా, కంప్యూటర్ తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని ఔషధ నియంత్రణశాఖ ఏలూరు జిల్లా సహాయ సంచాలకుడు (ఏడీ) నీ హెచ్.హరిప్రసాద్ తెలిపారు. జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సూచనల ప్రకారం జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఆదేశాలను అనుసరించి జిల్లాలోని అన్ని మ మందుల దుకాణాల్లోనూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆయన చెప్పారు. కొంతమంది దుకాణదారులు మత్తు కలిగించే మందులను విచ్చలవడిగా విక్రయిస్తున్నారని, ఇది ప్రజల ఆరోగ్యాన్ని పాడుచేస్తాయన్నారు. మత్తు నార్కోటిక్ చట్టం ప్రకారం మత్తు కలిగించే ఎటువంటి మందులనైనా వైద్యుల సూచనలు లేకుండా విక్రయించడం నేరమని, అనధికార విక్రయాలను నిరోధించడమే లక్ష్యంగా సీసీ కెమెరాలను ఏర్పాటుకు ఆదేశించామని ఆయన తెలిపారు. సీసీ కెమెరాలు, మందుల విక్రయాల డిజిటలైజేషన్తో మందుల అక్రమ విక్రయాలను నిరోధించే వీలుంటుందని ఆయన వివరించారు. మందుల క్రయ, విక్రయాలను ఖచ్చితంగా డిజిటలైజేషన్ చేయాలని ఆయన సూచించారు. సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడంద్వారా మత్తు కలిగించే మందుల విక్రయాలపై నిఘా ఉంటుందని తద్వారా వాటి విక్రయాలపై నియంత్రణ ఉంటుందని ఆయన చెప్పారు. బిల్లులు లేకుండా మందులు కొనుగోలు, విక్రయాలు చేయడం నేరమని, దీన్ని దృష్టిలో పెట్టుకుని ప్రతి దుకాణదారుడు తప్పనిసరిగా బిల్లుల నిర్వహణ చేయాల్సిందేనని ఆయన చెప్పారు. ఔషధ నియంత్రణశాఖ నిబంధనలను ఉల్లఘించిన రెం డు దుకాణాల లైసెన్సులను ఇప్పటికే రద్దు చేశామని, మరో దుకాణాన్ని సీజ్ చేశామని ఆయన తెలిపారు. సీసీ కెమెరాలు, కంప్యూటర్ల ఏర్పాటుకు సంబంధించి ఆయా ప్రాంతాల డ్రగ్స్ ఇనస్పెక్టర్ ద్వారా ఇప్పటికే దుకాణదారులకు ఆదేశాలు ఉచ్చామని, త్వరతగతిన వాటిని ఏర్పాటు చేసుకుని రికార్డులు డిజిటలైజేషన్ చేపట్టాలని ఏడీ హరిప్రసాద్ సూచించారు.

# మెరుగైన వైద్య సేవల కోసమే జగనన్న ఆరోగ్య సురక్ష



**ఆగిరిపల్లి,మేజర్ న్యూస్** మండల పరిధి నర్సింగపాలెం గ్రామములో గురువారం గ్రామ సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రత్యేక వైద్యాధికారులతో క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల ప్రత్యేక అధికారి పి వెంకటరత్నం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల్ ప్రత్యేక అధికారి మాట్లాడుతూ ప్రజలు ఏయే వ్యాధులతో బాధపడుతున్నారో తెలుసుకొని, వారికి మెరుగైన వైద్య సేవలు అందించే లక్ష్యంతో ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని చేపట్టారని అన్నారు. ఎం.పి.డి.ఓ పి.శంకర్రావు మాట్లాడుతూ ప్రభుత్వం మరింత మెరుగైన వైద్యం ఉచితంగా ప్రజలకు అందించడానికి,ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు , ఒక్క రూపాయి కూడా ఖర్చు కాకుండా ఆరోగ్య శ్రీ సేవ ద్వారా వైద్యం కోసం, పేదవాళ్లు అప్పులు పాలయ్యే పరిస్థితి రాకూడదని, ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం పై ఎంతోగానో ఖర్చు చేస్తున్నదని, ఈ కార్యక్రమంలో అవ్వాతాతలకు కంటి పరీక్షలు చేసి, వారికి కళ్లజోళ్ల అందిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ నేతృత్వంలో ఏర్పాటు చేసిన చిరుధాన్యాల స్టాల్ ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ ఎం. ఉదయభాస్కర్, ఎంపీపీ గోళ్ళ అనుష ఇస్సాకు, జడ్పిసి పిన్ని బోయిన వీరబాబు, గ్రామ సర్పంచ్ మొగదాటి అనూష, వైసీపీ మండల కన్వీనర్ పల్లగాని నరసింహారావు, మండల జెసిఎస్ కన్వీనర్ నండూరి భాస్కర్ ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి కె సంగమయ్య, వైద్యాధికారులు డాక్టర్ జె జగన్మోహన్రావు, గ్రామ వార్డు సభ్యులు,ఎం.పి.టి.సిసభ్యులు,వైద్యాధికారులుబృందం, ఎ.ఎన్,ఎం,ఆశా కార్యకర్తలు, అంగన్ వాడి సిబ్బంది, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు , గ్రామ పెద్దలు , ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి కేంద్ర కార్యాలయం నుండి దళిత నాయకులకు పిలుపు





**ఎమ్మెల్యే ఆయన తనయుల పై ఉన్న ఫిర్యాదులు విచారిస్తాం మళ్లీ సీఎంగా జగన్ వచ్చేందుకు కృషి చేయాలని సూచనలు**

**కైకలూరు, మేజర్ న్యూస్:** రాష్ట్ర మాల మహానాడు అనుబంధ సంఘాల అధ్యక్షుడు డాక్టర్ సేవా నాగా జగన్ బాబురావు,రాష్ట్ర మాదిగ దండోరా ఉపాధ్యక్షులు ఏసుపోగుదానియేలుకి విజయవాడ వైయస్సార్ పార్టీ కేంద్ర కార్యాలయం నుండి పిలుపు వచ్చింది. ఈ మేరకు వైఎస్సార్ పార్టీ కార్యాలయానికి వెళ్లి కార్యాలయంలో రాష్ట్ర వైఎస్ఆర్ పార్టీ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డిని, ఎమ్మెల్సీ, చీఫ్ విఫ్ లేళ్ళ అప్పి రెడ్డిని, రాష్ట్ర అధికార ప్రతినిధి అంకంరెడ్డి నారాయణమూర్తి ని, వైఎస్ఆర్ పార్టీ నాయకులను కలిశారు. కైకలూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే దూలం.నాగేశ్వరరావుఆయన కుమారులు తమ పైన,వైఎస్ఆర్ పార్టీ అభిమానులు, ఎస్సీ,ఎస్టీ,బీసీముస్లింమైనార్టీల మీద పెట్టినటువంటి తప్పుడు కేసులు విషయంపై తెలియజేశారు.

ఆ విషయంపై బాబురావు మాట్లాడుతూ, రామకృష్ణారెడ్డి, అప్పి రెడ్డి, నారాయణమూర్తి, తమకు హామీ ఇచ్చి, జరిగినటువంటి అన్యాయంపై మేము విచారిస్తామని హామీ ఇచ్చారన్నారు. కైకలూరు నియోజకవర్గం లో ఉన్నటువంటి వైయస్సార్ పార్టీ అభిమానులందరిని మళ్లీ పార్టీ వైపు రప్పించి, వారందరికీ మీకు తగు న్యాయం జరిగే విధంగా చూస్తామని, మీరు పార్టీ కోసం రాష్ట్రవ్యాప్తంగా తిరిగి వైయస్సార్ పార్టీని జగన్మోహన్ రెడ్డిని, మళ్లీ ముఖ్యమంత్రి చేసుకోవాలని సూచించారని బాబురావు తెలిపారు.

దానియేలు మాట్లాడుతూ, దూలం నాగేశ్వరరావు ఆయన కుమారులు అక్రమంగా సంపాదించుకుంటూ మాల మాదిగల మీద తప్పుడు కేసులు పెట్టి ఇబ్బందులు పెడుతున్నారని వివరించా అన్నారు. వచ్చే ఎన్నికల్లో దూలం నాగేశ్వరావుకి, ఆయన కొడుకులకు తగు బుద్ధి చెప్పే సమయం దగ్గరలోనే ఉందని దానియేలు అన్నారు. రాష్ట్ర బీసీ మహిళా అధ్యక్షురాలు నల్లగంటి వెంకట పద్మావతి మాట్లాడుతూ, జగన్ ముఖం చూసి నీకు ఓట్లు వేస్తే నీవు ఎమ్మెల్యే అయ్యి కైకలూరు నియోజకవర్గం ఎస్సీ బీసీ మైనారిటీల మీద తప్పుడు కేసులు పెట్టించిన దూలం నాగేశ్వరావుకి ఆయన కుమారులకి వచ్చే ఎన్నికల్లో మీకు టికెట్ ఇస్తే నీకు నీకుమారులకు ఓటు ద్వారా తరిమికొట్టే సమయం దగ్గరలోనే ఉందనిహెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బాబురావు రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సూర్య
పశ్చిమ గోదావరి
శుక్రవారం,
13 అక్టోబర్ 2023


# సొసైటీ మాజీ అధ్యక్షులు పాతూరి రంగారావు (రాజా) గుండెపోటుతో మృతి


ఫైల్ ఫొటో

**ముదినేపల్లి,మేజర్‌న్యూస్ :** పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు , మాజీ సర్పంచ్ పాతూరి రంగారావు (రాజా)(62) గుండె పోటుతో మృతి చెందారు. ఆయనకు భార్య , ఇద్దరు కుమారులు , కుమార్తె ఉన్నారు. ముదినేపల్లి మండలం చేవూరు గ్రామానికి చెందిన రంగారావు 25 ఏళ్లు పిఎసిఎస్ అధ్యక్షునిగా ఒక విడత సర్పంచిగా పనిచేశారు. సీనియర్ టిడిపి నాయకునిగా మండలంలో సుపరిచితమైన వ్యక్తి టిడిపి ఆవిర్భావం నుండి తన కుటుంబం పార్టీ అభివృద్ధికి కృషి చేశారు. ఉదయం గుండెపోటు స్వల్పంగా రావడంతో గుడివాడ ఆసుపత్రికి తరలించగా మృతి చెందారు. ఈయన మరణ వార్త విన్న పార్టీ నాయకులు చల్లగుళ్ళ శోభనాద్రి చౌదరి , కొడాలి వినోద్ , వీరమల్లు నరసింహారావు , సర్పంచ్ పరసా విశ్వేశ్వరరావు , దావు నాగరాజు, చలసాని జగన్మోహన్రావు , బొంగు రవికుమార్ , కొత్తూరు విటల్ , పంతగాని సురేష్ తదితరులు రంగారావుకు పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# ప్రజల కోసం నిరంతరం ‘సంక్షేమం’ అమలు చేస్తున్న సీఎం జగన్

## శాసనమండలి సభ్యులు కవురు శ్రీనివాస్



**పాలకోడేరు,మేజర్ న్యూస్:** మనల్ని సృష్టించిన బ్రహ్మ మర్చిపోవచ్చు ,పుట్టించిన తల్లిదండ్రులు పట్టించుకోకపోవచ్చు కానీ మాట ఇచ్చిన మన జగనన్న మాత్రం మనల్ని మర్చిపోలేదు, మన తలరాతలు మారుస్తానని ఎన్నికల ముందు పాదయాత్రలో ఊరూరా తిరిగి మన కష్టాలు తెలుసుకొని హామీ ఇచ్చిన జగనన్న మన కోసం నవరత్నాలు అమలు చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు .ఆ సంగతి మనందరకు తెలుసు అని శాసన మండలి సభ్యుడు కవురు శ్రీనివాస్ పేర్కొన్నారు. గురువారంపాలకోడేరు మండలంలోని కొండేపూడి గ్రామంలో నిర్వహించిన ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా జరిగిన సభ లో ఆయన మాట్లాడుతూ మనందరం ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం అంతా ఆనందంగా ఉంటుందని ఈ ఆరోగ్యసురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని అన్నారు. సచివాలయ సిబ్బందిని, ఆశా వర్కర్లను, వాలంటీర్లను సమన్వయం చేసి 15 రోజులకు ఒకసారి ఈ మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి ఆరోగ్యాన్ని కాపాడాలని మన జగనన్న ఇలాంటి ఆలోచన చేశారని అన్నారు .స్వతంత్రం వచ్చిన 75 సంవత్సరాల కాలంలో పాలకులు ఎందరో వచ్చారు పార్టీ లెన్నో వచ్చాయి గాని ఇలాంటి కార్యక్రమం ఎవరు నిర్వహించలేదని అన్నారు. ఈ సభలో మండల పరిషత్ చైర్మన్ భూపతి రాజు చంటి రాజు, ఏఎంసి వైస్ చైర్మన్ చేకూరి రాజా నరేంద్ర వర్మ,,సర్పంచ్ చింతపల్లి వెంకటనారాయణ, కుముదవల్లి సర్పంచ్ భూపతిరాజు వంశీరాజు, విస్సాకోడేరు సర్పంచ్ బొల్లా శ్రీనివాసు, కటికి శ్రీదేవి , బొక్కా రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక ఇబ్బందులతో ఉరివేసుకొని ఆత్మహత్య



తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్: తాడేపల్లిగూడెం 35వ వార్డుకు చెందిన అంపా సత్యనారాయణ (35) గురువారం నాడు ఉరి వేసుకునే ఆత్మహత్య చేసుకున్నాడు. తాడేపల్లిగూడెం తాడేపల్లిగూడెం జాతీయ విశ్వవిద్యాలయం వెనుక భాగంలో దట్టంగా పెరిగిన మొక్కల నడుమ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తాడేపల్లిగూడెం ఎఫ్ సి ఐ కాలనీలో నివాసం ఉంటున్న సత్యనారాయణ భార్య ఇద్దరు పిల్లలతో కలిసి నివసిస్తున్నాడు. స్థానికుల సమాచారం మేరకు పట్టణ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని తాడేపల్లిగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతుడు పనిలోకి సరిగా వెళ్లకపోవడంతో ఆర్థిక ఇబ్బందుల వల్ల కుటుంబ కలహాల నేపథ్యంలో ఆత్మహత్యకు పాల్పడి ఉంటారని స్థానికులు తెలియజేశారు. కేసు నమోదు చేసిన పట్టణ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# శ్రీశైలంకు బస్సు సర్వీసు ప్రారంభం



**నూజివీడు, మేజర్ న్యూస్ :**నూజివీడు పట్టణంలోని ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్ ఆవరణములో గురువారం శ్రీశైలం పుణ్యక్షేత్రానికి ప్రత్యేకమైన బస్సు సర్వీసును శాసనసభ్యులు మేక వెంకట ప్రతాప్ అప్పారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తుల సౌకర్యార్థం ప్రత్యేకమైన బస్సు సర్వీసు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఆర్టీసీని ప్రభుత్వ పరం చేసిన ఘనత డైనమిక్ సీఎం జగన్ కే దక్కుతుందన్నారు. శ్రీశైలం సౌకర్యాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఎంతో సౌకర్యవంతంగా శివ భక్తుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బస్సు సర్వీసును సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అవసరం మేరకు మరిన్ని సర్వీసులు పెంచేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పగడాల సత్యనారాయణ,ఆర్టీసీడిపో మేనేజర్ పవన్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# నిబద్ధతతో చదివితే అత్యుత్తమ ఫలితాలు

– స్వర్ణాంధ్ర విద్యాసంస్థల చైర్మన్ కెవిస్





**నర్సాపురం రూరల్, మేజర్‌న్యూస్:** నిబద్ధతతో విద్యాభ్యాసం చేస్తే అత్యుత్తమ ఫలితాలు అందుకోవచ్చని స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ విద్యాసంస్థల చైర్మన్ కేవీ సత్యనారాయణ అన్నారు. గురువారం ఎంబీఏ, ఎంసీఏ మొదటి సంవత్సరం తరగతులు ప్రారంభం సందర్భంగా విద్యార్థులు, తల్లిదండ్రులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన సత్యనారాయణ మాట్లాడుతూ,ఇంజనీరింగ్ విద్యార్థులతో సమానంగా ఎంబీఏ ఎంసీఏ విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయని, రెండేళ్లు కష్టపడితే భవిష్యత్తుకు భరోసా కలుగుతుంది అన్నారు. విద్యాసంస్థల కోశాధికారి కొండవీటి త్రినాథ్, డైరెక్టర్ అడ్డాల శ్రీహరిలు మాట్లాడుతూ తమ కళాశాలలో క్యాంపస్ ఇంటర్వ్యూల ద్వారా వేలాది మందికి ఉద్యోగాలు లభిస్తున్నాయని అన్నారు. ఉద్యోగం పొందిన కొంతకాలానికి ఉద్యోగాలు కల్పించే స్థాయికి చేరుకోవాలని సూచించారు. పరుగెత్తే వాడే విజయం సొంతం చేసుకుంటాడని, నిరంతరం చదువుతూ ఉంటే విజయం మీదే అన్నారు. పలువురు విద్యార్థులు మాట్లాడుతూ కళాశాల యాజమాన్యం సహకారంతో ఎంతోమంది ఉన్నత స్థానాలకు చేరుకుంటున్నారనిఅన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పండరీనాథ్, హెచ్ ఓడిలు గ్రేస్, కుమార్, తదితరులు మాట్లాడారు.

# ముగ్గురు అంతర్రాష్ట్ర రాగి వైరు నేరస్తుల అరెస్టు

: ఎస్సై చంటిబాబు



**ఆగిరిపల్లి,మేజర్‌న్యూస్:** ఎస్సై ఎన్. చంటిబాబు వారి సిబ్బంది సింగన్నగూడెం బస్ స్టేజి సమీపంలో గల సాయిబాబా టెంపుల్ వద్ద బుధవారం ముగ్గురు అంతర్రాష్ట్ర నేరస్తులను పట్టుకొని, వారి వద్ద నుండి రెండు లక్షల విలువచేసే చోరీ సొత్తు రాగి వైరు,వారు దొంగతనానికి ఉపయోగించే మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకొని ముద్దాయిలను అరెస్టు చేసి, రిమాండ్ నిమిత్తం నూజివీడు కోర్టులో హాజరు పరిచినట్లు ఎస్సై తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ నూజివీడు ఏరియా కు సంబంధించిన పెంద్రాల కోటేశ్వరరావు 40, పెంద్రా ఏసుబాబు21, పెంద్ర దుర్గారావు 35 సంవత్సరాలు,గతంలో వీరిపై రాష్ట్రంలోని పలు జిల్లాల్లో నంది గామ, నూజివీడు ,గుంటూరు, పిడుగురాళ్ల ,సత్తుపల్లి, ఒం గోలు తదితర ప్రాంతాలలో కేసులు నమోదు కాబడి, జైలు శిక్ష అనుభవించి ఉన్నట్లు ఎస్సై తెలిపారు. ఈ సందర్భంగా పోలీస్ ఉన్నతాధికారులు ఎస్సై చంటిబాబు,వారి సిబ్బందిని అభినందించారు.

# రైల్వే ప్రయాణికుల సమస్యలపై డిఆర్ఎం నరేంద్రకు వినతి



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** దక్షిణ మధ్య రైల్వే, విజయవాడ జోన్ డిఆర్ఎం నరేంద్ర ఆనంద్ పాటేల్ నరసాపురం పాలకొల్లు భీమవరం తణుకు తదితర రైల్వే స్టేషన్ల పర్యవేక్షణ నిమిత్తం పాలకొల్లు విచ్చేసిన సందర్భంగా డిఆర్‌యుసిసి మెంబర్ జక్కంపూడి కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం తెలియజేశారు, ప్రయాణికుల నుండి, వివిధ సంఘాల నుండి , చుట్టుపక్కలగ్రామాల ప్రజల నుండి అందిన వినతులను క్రోడీకరించి నరేంద్ర ఆనంద్ పాటేల్ కి ముఖ్యమైన విషయాలతో వినతి పత్రాన్ని అందజేశారు. విజయవాడ నుండి హుబ్లీ వెళుతున్న ట్రైన్ ను నరసాపురం టు హుబ్లీ వరకు విధంగా గతంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ఆయనతో మాట్లాడారు. దానిని వెనవెంటనే అమలు అయ్యే విధంగా చర్యలు తీసుకోవలసినదిగా విజ్ఞప్తి చేశారు. అలాగే, నరసాపురం నుండి వైజాగ్ ట్రైన్ పునరుద్ధరణ, శబరిమలకి ప్రత్యేక ట్రైన్లు ఏర్పాట్లు కోసం, పాలకొల్లు రైల్వే స్టేషన్ ఈశాన్యం రోడ్డు పునరుద్దించుట, 2వ ప్లాట్ఫారం మీదకు వెళ్లడానికి ప్రయాణికులు ఎదుర్కొంటున్న ఇక్కట్లు తొలగించడానికి తగిన చర్యలు, నర్సాపురం నుండి వారణాసి వెళ్లడానికి ట్రైన్స్ , లిఫ్ట్ పనులు వేగవంతం అంశాల పై వినతి పత్రాన్ని అంద చేశారు. డిఆర్ఎం నరేంద్ర ఆనంద్ పాటేల్ వినతి పత్రాన్ని అందుకొని వినతిపత్రంలో పొందుపరిచిన అంశాలను పరిశీలించి వెంటనే తగిన చర్యలు తీసుకుంటానని తెలియజేశారు.

# ఛాంబర్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం




**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** స్థానిక బ్యాలెన్స్ జీకా చాంబర్స్ డిగ్రీ కళాశాల నందు ప్రిన్సిపల్ డాక్టర్ డి.వెంకటేశ్వరరావు మార్గదర్శకత్వంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు వి సామ్యూల్ టి రాధా మాధవి నామట్టి నాదేశం కలశం కార్యక్రమంలో భాగంగా ఎన్ఎస్ఎస్ విద్యార్థి వాలంటీర్లు తమ తమ ప్రాంతాల నుంచి తీసుకొచ్చిన మట్టిని కళాశాల ప్రాంగణంలో కలశంను అలంకరించి మట్టితో నింపారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ కే.రామ రాజు మాట్లాడుతూ కళాశాలలో ఇటువంటి మంచి కార్యక్రమాలు నిర్వహించడం ఆనందంగా ఉందని విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనడం చూస్తే ఎంతో సంతోషదాయకంగా ఉందని విద్యార్థులని కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కోశాధికారి జయ రాము విక్రమ్ సింహపురి యూనివర్సిటీ ప్రొఫెసర్ వీర రావు రెడ్డి , కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, ఎన్ఎస్ఎస్ విద్యార్థి వాలంటీర్లు పాల్గొన్నారు.

# రూరల్ ఎస్సైగా రాజారెడ్డి బాధ్యతల స్వీకారం



ఏలూరు, మేజర్ న్యూస్: ఏలూరు రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్సైగా గురువారం కె.రాజారెడ్డి బాధ్యతలు స్వీకరించారు.

# 16 నుంచి నవంబరు 10 వరకు ఈవిఎంల పరిశీలన

జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి



**ఏలూరు, మేజర్‌న్యూస్:** జిల్లాకు వచ్చిన ఓటింగ్ యంత్రాలకు తొలిదశ తనిఖీ ప్రక్రియను ఈనెల 16వ తేదిన అక్టోబరు 10వ తేదీ వరకు పరిశీలన చేయడం జరుగుతుందని జిల్లా జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి తెలిపారు. గురువారం కలెక్టరేట్ లోని గౌతమీ సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో క్రొత్త ఓటింగ్ యంత్రాల పరిశీలనపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఓటింగ్ యంత్రాల పరిశీలన ఉదయం 9.00 గంటల నుంచి సాయంత్రం 7.00 గంటల వరకు జరుగుతుందని తెలిపారు. ఈ పరిశీలన కార్యక్రమానికి వివిధ రాజకీయపార్టీల ప్రతినిధులు గుర్తింపు కార్డుతో ఈవిఎంలు భధ్రపరచిన గిడ్డంగికి పరిశీలన ప్రక్రియకు హాజరుకావలసివుంటుందని తెలిపారు. జిల్లాకు బ్యాలెట్ యూనిట్లు 5560, కంట్రోల్ యూనిట్లు 4340, వివిప్యాట్లు 5210, కేటాయి ంచగా వీటికి తొలిదశ పరిశీలన జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని రెవిన్యూ, వివిధ శాఖల ఇంజనీరింగ్ అధికారులతో పాటు ఎంపిడిఓ కార్యాలయ సిబ్బందికి కూడా విధులు కేటాయి ంచినట్లు వెల్లడించారు. ఈ ప్రక్రియలో జిల్లాలోని గుర్తింపుపొందిన రాజకీయపార్టీలను భాగస్వామ్యం చేయడంజరుగుతుందన్నారు. రాజకీయపార్టీల ప్రతినిధులు స్వయంగా వచ్చి పరిశీలించుకోవచ్చని తెలిపారు. వివిప్యాట్లు, ఓటింగ్ యంత్రాల పరిశీలన అంశాలపై సమావేశంలో డిఆర్డిఏ పిడి డా.ఆర్. విజయరాజు రాజకీయపార్టీల ప్రతినిధులకు వివరించడం జరిగింది. సమావేశంలో డిఆర్ఓ యం. వెంకటేశ్వర్లు, ఎస్. భరత్ రావు(బిఎస్పీ), యం. ధశరధ కుమార్(ఆమ్ ఆద్మీ), సహదేవ అచ్యుతబాబు(టిడిపి), కలవకొల్లు సాంబ(వైఎస్ఆర్ సిపి) కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటె ండెంట్ చల్లన్న దొర, తదితరులు పాల్గొన్నారు.

# గవరపేటలో జగనన్న సురక్ష





**పాలకొల్లు, మేజర్ న్యూస్:** మండలం లోగవరపేట గ్రామం నందు అందరికి సంపూర్ణ ఆరోగ్యం అందించాలి అనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జగనన్న సురక్ష అందరికీ ఆరోగ్యం అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వైసీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు మాట్లాడుతూ గ్రామంలో గల పేద మధ్యతరగతి కులాలకు అతీతంగా అందరికీ లబ్ధి చేకూరే విధంగా జగనన్న సురక్ష కంటి పరీక్షలు బీపీ షుగర్ ఈసీజీ వంటి పరికరాలతో క్వాలిఫై డాక్టర్లచే మీ గ్రామాల్లో వైద్య పరీక్షలు అందిస్తున్నారని అన్నారు.అనంతరం గ్రామంలో జలజీవన్ మిషన్ పనులు పరిశీలించారు. అలాగే గ్రామంలో ప్రమాదవశాత్తు గాయపడిన వారిని పలువురిని పరామర్శించారు. మాజీ డిసిఎంఎస్ చైర్మన్ ఎడ్ల తాతాజీ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రతి పేదవాన్ని దృష్టిలో పెట్టుకుని వినూత్నంగా ఎప్పటికప్పుడు కొత్త ఆలోచనలతో పేద ప్రజలకు ఏం చేస్తే మేలు జరుగుతుందని తపనతో పని చేస్తారని , మీ గ్రామాల నుండి మెరుగైన వైద్యం కోసం పట్టణాలకు వెళ్లకుండా క్వాలిఫైడ్ డాక్టర్లచే పరీక్షలు చేసి వ్యాధి నిర్ధారణ అనంతరం మెరుగైన వైద్యం కోసం ఆరోగ్యశ్రీ ప్రవేశపెట్టారని తాతాజీ అన్నారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డ్ మెంబర్ మేకా శేషుబాబు మాజీ డీసీఎంఎస్ చైర్మన్, యాడ్ల తాతాజీ నడపన గోవింద్ రాజు నాయుడు , విల్సాన్ మండల కన్వీనర్ మైకేల్ రాజు, గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేటి సూర్య నారాయణ , గ్రామ సర్పంచ్ పొలిమేర వెంకటేశ్వరావు , గ్రామ అధ్యక్షులు బిశెట్టి బాబ్జీ ఉప సర్పంచ్ ఎల్లపు మణి ,%జుశ% సర్పంచ్ మల్ల నవీన్ , సర్పంచులు, గ్రామ అధ్యక్షులు వివిధ హోదాల్లో కలిగిన నాయకులు కార్యకర్తలు మహిళలు మీడియా మిత్రులు పాల్గొన్నారు.

# వైద్య శిబిరాలతో పేదల ఆరోగ్యానికి భరోసా

– ప్రభుత్వ విప్ ముదునూరి



**నర్సాపురం రూరల్, మేజర్ న్యూస్ :**జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలతో పేదల ఆరోగ్యానికి ప్రభుత్వం భరోసా కల్పిస్తుందని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. మండలంలోని చామకూరిపాలెం గ్రామ సచివాలయం వద్ద గురువారం జరిగిన జగనన్న వైద్య శిబిరాన్ని చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు సందర్శించారు.ప్రభుత్వ డాక్టర్లు సిబ్బంది పేద ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ ప్రజల నుండి వైద్య శిబిరాలకు విశేష స్పందన లభిస్తుందని ఆయన అన్నారు.గ్రామాల్లో ఉన్న అన్ని కుటుంబాలకు వద్దకు ఏఎన్ఎంలు ,ఆశ వర్కర్లు, వాలంటరీలు, వెళ్లి ఇంటింటా సర్వే చేసి ఆరోగ్య సమస్యలు ఉన్న వారిని గుర్తించి టోకెన్లు ఇవ్వడం జరిగిందన్నారు. చామకూరి పాలెం గ్రామంలో 1,224 కుటుంబాలకు 3,500 మంది జనాభా ఉండగా అందరినీ కలిసి 735, మందికి వైద్య పరీక్షల నిమిత్తం టోకెన్లు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ రోజు సాయంత్రం వరకు వైద్య పరీక్షలు నిర్వహించటానికి వచ్చిన డాక్టర్ల బృందం పరీక్షలు నిర్వహించి వారికున్న లోపంలను బట్టి ఉచితంగా నెలకు సరిపడ మందులు ఇవ్వడం జరుగుతుంది అన్నారు. 45, రోజుల పాటు ఈ ప్రక్రియ నిరంతరం జరుగుతుందని ఆయన చెప్పారు.ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశమును ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. ముందుగా గ్రామంలో రూ: 6, లక్షల మండల పరిషత్ నిధులతో అభివృద్ధి చేసిన ఎంపీ. యు .పి స్కూలును ఆయన ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, జెడ్పిటిసి సభ్యులు బొక్క రాధాకృష్ణ, వైస్ ఎంపీపీ ఉంగరాల రమేష్ నాయుడు, సర్పంచ్ బొక్క రామస్వామి, ఎంపిటిసి మల్లుల సత్యనారాయణ, మైల బత్తుల శ్రీను, చినమిల్లి చంద్రశేఖర్, గుంపుల రత్నరాజు, కడలి శ్రీను, తిరుమని కృష్ణంరాజు, బొక్క వెంకటేశ్వరరావు, , బెల్లం కొండ చందు, బెల్లంకొండ ఏసు, కౌరు రాంబాబు, బొక్క త్రివేణి, బి వెంకటేశ్వరరావు, మహిళా సమైక్య ప్రెసిడెంట్లు, వైద్య సిబ్బంది , సచివాలయం సిబ్బంది, వాలంటరీలు తదితరులు పాల్గొన్నారు.

# 6 దశాబ్దాల స్వంత ఇంటి కల సాకారం

## లబ్ధిదారులు మరిపే అయ్యప్ప, నాగమణి దంపతులు



**ఉంగుటూరు, మేజర్ న్యూస్ :** ఆరు దశాబ్దాల నాటి తన స్వంత ఇంటి కల నేటితో నెరవేరిందని జగనన్న ఇల్లు లబ్ధిదారుడు మరిపే అయ్యప్ప తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఉంగుటూరు మండలం చేబ్రోలులో గురువారం జగనన్న ఇళ్ళ గృహప్రవేశాల సంబరాలలో జిల్లా కలెక్టర్, ప్రజాప్రతినిధులు లబ్ధిదారుల ఇళ్లను సందర్శించి వారి ఆనందంలో వీరు కూడా పాలు పంచుకున్నారు. జగనన్న ఇంటిని పొందిన మరిపే అయ్యప్ప, నాగమణి దంపతుల ఇంటిని మాజీ ఉప ముఖ్యమంత్రి శాసనసభ్యులు ఆళ్ళ కాళీకృష్ణ శ్రీనివాస్ (నాని) సందర్శించి, గృహప్రవేశం, సత్యనారాయణ వ్రతం కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆ దంపతులు ఆనందం వర్ణనాతీతం. తనకు 70 సంవత్సరాలని, తన చిన్నతనం నుండి స్వంత ఇల్లు కలిగి ఉండాలన్నది తన కల అని, పేదరికం కారణంగా తన కల నెరవేరలేదన్నారు. ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా తమకు న్యాయం చేయలేదని, జగనన్న ప్రతీ పేదవాడి కల నెరేవేర్చేందుకు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారన్నారు. తనలాంటి పేదవారందరికీ స్వంత ఇల్లు తీరని కల అని, తన లాంటి పేదల స్వంత ఇంటి కలను నెరవేర్చిన ఘనత జగనన్నకు దక్కుతుందని అయ్యప్ప ఆనందభాష్పాలతో చెప్పారు. జగనన్నది మాటల ప్రభుత్వం కాదు, చేతల ప్రభుత్వం అన్నది, నియోజకవర్గంలో ఇల్లు పొందిన ప్రతీ లబ్ధిదారుడు చెబుతాడన్నారు. మరిపే అయ్యప్ప దంపతుల కళ్ళల్లో ఆనందాన్ని చూసిన ఆళ్ళ నాని, వారి ఇంట్లో చాలా సేపు నడిపి, వారి క్షేమ సమాచారాలు, వారి కుటుంబ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. వారి ఆనందానికి మురిసిపోయిన ఆళ్ళ నాని తన స్వంత సొమ్ము 10 వేల రూపాయలను అయ్యప్ప దంపతులకు తన కానుకగా అందించారు. ఈ సొమ్ముతో ఇంటికి కావలసి సామాను కొనుక్కోవాలని వారికి చెప్పారు.జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్, ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ, శాసనసభ్యులు పుప్పాల శ్రీనివాసరావు (వాసుబాబు), కొఠారు అబ్బయ్య చౌదరి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.